ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో అర్హులైన లబ్దిదారులకు స్వచ్ఛమైన, సురక్షితమైన పైప్డ్ వంట గ్యాస్‌ను అందించే లక్ష్యంతో దేశీయ పీఎన్జీ కనెక్షన్ల ప్రోత్సాహక పథకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

2. భారతదేశంలో తమ పెట్టుబడులను, భాగస్వామ్యాలను మరింత విస్తరించుకోవాలని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ జపాన్ వ్యాపారవర్గాలను కోరారు.

3. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు రుణ వితరణలో పటిష్టమైన వృద్ధిని నమోదు చేశాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

4. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

------------------------------

**GOVT- PNG SCHEME**

దేశంలో అర్హులైన లబ్దిదారులకు స్వచ్ఛమైన, సురక్షితమైన అందుబాటు ధరలో పైప్డ్ వంట గ్యాస్‌ను అందించే లక్ష్యంతో 'దేశీయ పీఎన్జీ కనెక్షన్ల ప్రోత్సాహక పథకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ పథకం వచ్చే నెల 1వ తేదీ నుండి అమల్లోకి వస్తుంది. పైప్డ్ నేచురల్ గ్యాస్‌ను త్వరగా వినియోగించడం ప్రారంభించేలా పీఎన్జీ కనెక్షన్ల విస్తరణను వేగవంతం చేయడానికి ఈ పథకాన్ని రూపొందించినట్లు పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1.74 కోట్ల దేశీయ పీఎన్జీ కనెక్షన్లు ఉన్నాయి. ఎల్పీజీ సిలిండర్లు, సాంప్రదాయ వంట ఇంధనాలతో పోలిస్తే పీఎన్జీ - గృహాలకు సురక్షితమైన, స్వచ్ఛమైన

సౌకర్యవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ పథకం ఆరు నెలల కాలపరిమితితో రెండు విడతలుగా అమలు చేయబడుతుంది.

**NSD**

------------------------

**GOYAL- JAPAN**

భారతదేశంలో తమ పెట్టుబడులను, భాగస్వామ్యాలను మరింత విస్తరించుకోవాలని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ జపాన్ వ్యాపారవర్గాలను కోరారు. న్యూఢిల్లీలో జపాన్ ప్రతినిధి బృందంతో మాట్లాడుతూ ఆయన... శాంతి, పురోగతి, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శ్రేయస్సు అనే ఉమ్మడి ఆకాంక్షలపై ఆధారపడిన భాగస్వామ్యాన్ని ఇరు దేశాలు పంచుకుంటున్నాయని అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్-జపాన్ ద్వైపాక్షిక వాణిజ్యం 27.5 బిలియన్ డాలర్లకు చేరుకుందని, అలాగే భారతదేశానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరంగా జపాన్ ఐదవ అతిపెద్ద వనరుగా ఉందని మంత్రి చెప్పారు. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు ప్రాజెక్ట్, ఢిల్లీ, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నైలలో జపాన్ సహకారంతో నడుస్తున్న మెట్రో వ్యవస్థలు, అలాగే ఎనిమిది రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 11 జపాన్ పారిశ్రామిక టౌన్‌షిప్‌లను ఉదహరిస్తూ.. భారత్-జపాన్ భాగస్వామ్య ఫలితాలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు.

**NSD**

------------------------

**REV BRICS - ENVIRONMENT MEETING**

2005-2022 మధ్య భారత్ - కాలుష్య ఉద్గారాల సాంద్రతను 37 శాతానికి పైగా తగ్గించిందని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 12వ బ్రిక్స్ పర్యావరణ మంత్రుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి.... ప్రస్తుతం దేశంలోని మొత్తం విద్యుత్ సామర్థ్యంలో సగానికి పైగా స్వచ్ఛ ఇంధన వనరుల నుంచే వస్తోందని పేర్కొన్నారు. మానవత్వానికే ప్రథమ

ప్రాధాన్యతనిస్తూ విధానాలు, సాంకేతికత, ప్రజల భాగస్వామ్యంతో సుస్థిరతను నెలకొల్పాలని పిలుపునిచ్చారు.

**S/B – BHUPENDER YADAV**

**NSD**

**-----------------------**

**AMIT SHAH - TN VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు సాయంత్రం రెండు రోజుల పర్యటన నిమిత్తం చెన్నైకి చేరుకుంటారు. ఆయన రేపు చెన్నై సమీపంలోని కోవలంలో జరగనున్న దక్షిణ భారతదేశ ముఖ్యమంత్రుల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు హాజరవుతారు.

**NSD**

**-----------------------**

**MoRTH- COMMERCIAL VEHICLES**

కేంద్ర మోటారు వాహనాల నిబంధనలు, 1989 సవరణకు సంబంధించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. నేషనల్ పర్మిట్ వ్యవస్థ కింద నడిచే బ్యాటరీ, హైడ్రోజన్ ఫ్యూయల్, సిఎన్‌జి ఆధారిత వాణిజ్య వాహనాల ఫిట్ నెస్ కాల పరిమితిని మరో ఐదేళ్లు పొడిగించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. నేషనల్ పర్మిట్ ప్రక్రియలను సరళీకృతం చేయడం, డిజిటల్ విధానాలను ప్రోత్సహించడమే దీని ముఖ్య ఉద్దేశం. ఈ ప్రతిపాదన ప్రకారం వాహనదారులు ప్రతి ఏటా కాకుండా ఒకేసారి ఐదేళ్ల కాలపరిమితికి పర్మిట్ అనుమతి పొందవచ్చు. దీని కోసం ఐదేళ్లకు 82 వేల 500 రూపాయల రుసుముగా నిర్ణయించారు. ఈ ప్రతిపాదనలపై 30 రోజుల్లోగా అభ్యంతరాలు, సూచనలు పంపాలని మంత్రిత్వ శాఖ కోరింది.

**NSD**

**-----------------------**

**FINANCE – RRBs**

2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు రుణ వితరణలో బలమైన వృద్ధిని నమోదు చేశాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్

ప్రాధాన్యతా రంగ రుణాల ప్రణాళిక కింద - ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పనితీరు ఈ ఏడాది సమర్ధవంతంగా సాగిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. 2024-25 ఆర్ధిక సంవత్సరంలో సుమారు 5 లక్షల 24 వేల కోట్ల రూపాయలుగా ఉన్న RRBల మొత్తం బకాయి రుణాలు, 2025-26 నాటికి 10.3 శాతం పెరిగి 5 లక్షల 78 వేల కోట్ల రూపాయలకు పైగా చేరుకున్నాయి.

**NSD**

**------------------------**

**RAJ-LAKHPATI DIDIS**

మూడేళ్లలో మూడు కోట్ల మంది 'లక్పతి దీదీల'ను తయారు చేయాలనే ప్రధానమంత్రి లక్ష్యం నెరవేరిందని, మరో మూడు కోట్ల మందిని తయారు చేయడమే తదుపరి లక్ష్యమని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. రాజస్థాన్, బారాన్‌లో నిన్న మంత్రి 12 వందల 58 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మహిళల స్వయం ఉపాధికి 13 వేల 461 కోట్లు అందించామని, రాజస్థాన్‌లో రాజీవికా ద్వారా 32 లక్షల మంది లక్పతి దీదీలను తీర్చిదిద్దుతామని చెప్పారు.

**NSD**

**------------------------**

**AADHAR UPDATE – CHILDREN**

యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉడాయ్ – దేశ వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో పాఠశాల పిల్లలకు సంబంధించి రెండు కోట్లకు పైగా నిర్బంధ బయోమెట్రిక్ అప్‌డేట్‌లను పూర్తి చేసింది. ఇప్పటి వరకు 1.56 లక్షలకు పైగా పాఠశాలల్లో పిల్లలకు నేరుగా ఈ సదుపాయం కల్పించారు. 5, 15 ఏళ్ల వయస్సు వచ్చినప్పుడు బయోమెట్రిక్ సమాచారాన్ని నవీకరించడం తప్పనిసరి. విద్యార్థులను ప్రోత్సహించేందుకు 7 నుంచి 15 ఏళ్ల వారికి ఒక ఏడాది పాటు రుసుము మినహాయించారు. బయోమెట్రిక్ నవీకరించకపోతే ప్రభుత్వ పథకాలు, పోటీ పరీక్షల నమోదులో ఇబ్బందులు ఎదురవుతాయని కేంద్రం స్పష్టం చేసింది.

**NSD**

**------------------------**

**IMD-WEATHER**

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈశాన్య భారతదేశం, ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కేరళ, మాహే, పశ్చిమ బెంగాల్, సిక్కిం ప్రాంతాలలో కూడా ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్ణాటక, రాజస్థాన్, జమ్మూ-కాశ్మీర్, మధ్యప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్-సిక్కింలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉండే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

**NSD**

-----------------------

**BADMINTON WC**

న్యూఢిల్లీలో నిన్న జరిగిన బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు అద్భుత విజయాలు సాధించారు. పురుషుల సింగిల్స్ లో లక్ష్య సేన్ తొలి రౌండ్‌లో ఆస్ట్రియాకు చెందిన కొలిన్స్ ఫిలిమోన్‌ను ఓడించగా, భారత జోడీ ట్రీసా జాలీ - గాయత్రి గోపీచంద్ ప్రీ-క్వార్టర్ ఫైనల్స్ లోకి ప్రవేశించారు.

**NSD**

-----------------------

**SHUKLA MP-I 19.08.2026**

**GOVT- PNG SCHEME**

The Government has approved the an Incentive Scheme for Promotion of Domestic PNG Connections, aimed at bringing clean, safe and affordable piped cooking gas to households across the country. The

scheme will be effective from 1st of next month. The Ministry of Petroleum and Natural Gas said that the scheme is designed to fast-track the expansion of active PNG connections ensuring that more families can start using piped natural gas in their kitchens at the earliest. Currently, there are 1.74 crore Domestic PNG connections across the country. The Ministry added the new Scheme directly incentivises the City Gas Distribution (CGD) companies to actively convert unbilled connections into working gas connections, and expand the PNG network to new areas. It said that Piped Natural Gas offers households a safer, cleaner and more convenient alternative to LPG cylinders and traditional cooking fuels

The Scheme will be implemented over two Tranches spanning six months. The additional gas allocation will substitute the costlier Liquefied Natural Gas that CGD entities currently procure for their Compressed Natural Gas (Transport) segment which will lower their overall gas-sourcing costs. Under the Scheme, eligible CGD entities will be allocated an additional 200 Standard Cubic Meter of domestically-produced, lower-priced gas for every incremental billed Domestic PNG connection achieved during the performance period.

**CB/SHIVANG/ANAND/0408**

**SHUKLA MP-II**
**19.08.2026**
**BADMINTON WC**

In Badminton, Indian shuttlers registered comprehensive wins at the BWF World Championships in New Delhi yesterday. Men's singles ace Lakshya Sen defeated Austria's Collin's Filimon in the first round while the Indian duo of Treesa Jolly and Gayatri Gopichand continued their winning run to enter the pre-quarterfinals. We have a report:

**CB/VISHNU/BHANU/0512**

**SANJIO EP-I 18-08-2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast very heavy rainfall conditions tomorrow in places over East and West Uttar Pradesh,

East Madhya Pradesh, and Uttarakhand. Parts of North-east India, Delhi, Haryana, Chandigarh, Bihar, Chhattisgarh, Coastal Karnataka, Himachal Pradesh, harkhand, Kerala and Mahe, Sub-Himalayan West Bengal, and Sikkim are also likely to receive moderate to heavy rainfall tomorrow. The Weather Department also predicted thunderstorms and lightning tomorrow over North Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal. Similar weather conditions are also expected over Andhra Pradesh, Bihar, Coastal Karnataka, East Rajasthan, Jammu-Kashmir, Madhya Pradesh, South Interior Karnataka, Telangana and West Bengal and Sikkim.

**<<<>>> PRIYA/2032**

**SHUKLA MP-I 19.08.2026**
**AMIT SHAH - TN VISIT**

Union Home Minister Amit Shah will arrive in Chennai this evening on a two-day visit to Tamil Nadu. He will attend the South India Chief Ministers Conference at Kovalam near Chennai tomorrow. Chief Ministers of Tamil Nadu, Kerala, Andhra Pradesh, Telengana and Puducherry will attend the conference.

**CB/Joy/Chennai/MAIL/0432**

**SHUKLA MP-I**
**19.08.2026**

**GOYAL- JAPAN**

Commerce and Industry Minister Piyush Goyal has highlighted the growing depth and strategic importance of the India-Japan partnership and invited Japanese businesses to deepen their investments and partnerships in India. Addressing a Japanese delegation in New Delhi, Mr Goyal said that India and Japan share a close and enduring partnership rooted in common aspirations for peace, progress and prosperity in the Indo-Pacific. He noted that the presence of the delegation from Yamanashi Prefecture reflects the growing reach of the bilateral partnership into India’s States and regions. Mr Goyal said that India-Japan bilateral trade has reached 27.5 billion dollars in Financial Year 2025-26, while Japan is now India’s

fifth-largest source of Foreign Direct Investment. The Minister noted that the growing India-Japan partnership is already visible on the ground, citing the Mumbai-Ahmedabad High-Speed Rail project, Japanese-assisted metro systems in Delhi, Ahmedabad, Bengaluru and Chennai and 11 Japanese industrial townships across eight States.

**CB/SHIVANG/PRIYA/0427**

**SHUKLA MP-I 19.08.2026**

**FINANCE - RRBs**

Ministry of Finance has said that Regional Rural Banks (RRBs) have recorded strong growth in credit delivery during the financial year 2025-26. The Ministry said, the performance of RRBs under the Reserve Bank of India's Priority Sector Lending framework remained strong during the year. However, the gross loans outstanding of RRBs increased by 10.3 percent from nearly 5 lakh 24 thousand crore rupees in financial year 2024- 25 to over 5 lakh 78 thousand crore rupees in 2025-26. The Ministry said that agriculture and allied activities remained the largest component of the RRB credit portfolio, with outstanding credit of 3.78 lakh crore rupees constituting 77 percent of the total Priority Sector Lending. Credit to the MSME sector stood at around 67 thousand crore rupees, reaffirming the pivotal role of RRBs in supporting rural entrepreneurship and employment generation. The Ministry said, the financial performance of RRBs during the year 2025-26 highlights sustained expansion in rural credit, strong alignment with national development priorities and continued support to farmers, micro-enterprises and other underserved segments.

**CB 0414**

**RAJ-LAKHPATI DIDIS**

Union minister for Agriculture, Farmers’ Welfare and Rural Development said the Prime Minister’s vision of making three crore Lakhpati Didis in the country has been fulfilled, and the government now aims to made another three crore Lakhpati Didis. Mr. Chouhan was addressing a programme in Baran, Rajasthan, today after inaugurating and laying the foundation stones for development projects worth ₹1,258 crore.

He said ₹13,461 crore has so far been provided to women to support self-employment. In Rajasthan, women’s empowerment is being promoted

through Rajeevika, under which 32 lakh Lakhpati Didis will be created.

The Union Minister said several changes have been introduced in the Pradhan Mantri Awas Yojana-Gramin to ensure that poor families can have their own homes. Under the revised provisions, women who own two-wheelers and those earning ₹15,000 will also be eligible for housing assistance. Farmers owning up to five acres of unirrigated land or 2.5 acres of irrigated land will also be eligible for financial assistance to construct houses.

**AADHAR UPDATE - CHILDREN**

The Unique Identification Authority of India (UIDAI) has achieved a major milestone in its nationwide mission-mode drive for Mandatory Biometric Updates, completing more than two crore biometric updates for school children across the country. The special drive, initiated in September last year, has now covered over one lakh 56 thousand schools, enabling school children to complete their Aadhaar biometric. Electronics and IT Ministry said that this has helped Mandatory Biometric Updates service to reach children directly at their schools, making the process more accessible and convenient for crores of students.

Aadhaar enrolment for children below five years captures demographic information and photograph, while fingerprints and iris biometrics are not captured at that age as these biometrics are still developing. Mandatory Biometric Updates helps ensure that the child's Aadhaar continues to have updated biometric information. The Biometric updates are required when a child attains the age of 5 years and again at 15 years. To encourage timely completion and make the service more accessible, UIDAI had waived the charges for children in the 7 to 15 years age group from 1st October 2025, for a period of one year. The Ministry said that lack of Biometric Updates in Aadhaar may lead to difficulties while carrying out authentication for receiving benefits under various Government schemes, registering in competitive and university examinations.

**MoRTH- COMMERCIAL VEHICLES**

Government has proposed a five-year extension in the permissible age of battery-operated, hydrogen fuel-based and natural gas-driven

commercial vehicles covered under the national permit system. The proposal is part of draft amendments to the Central Motor Vehicles Rules, 1989 issued by the Ministry of Road Transport and Highways to simplify national permit procedures and promote greater use of digital processes. The Ministry issued a draft notification on 10th august in this regard. The draft includes provisions for longer-duration national permit authorisations, revised temporary registration rules and greater use of the VAHAN portal. It also includes additional disclosure requirements in forms and inclusion of certain automotive component manufacturers within the trade certificate framework. The draft also proposes allowing national permit holders to obtain authorisation for up to five years instead of renewing it every year. While the annual fee would remain 16 thousand 500 rupees, the five-year authorisation would cost 82 thousand 500 rupees. The Ministry of Road Transport and Highways has invited objections and suggestions for 30 days from the notification's public release.

**REV BRICS - ENVIRONMENT MEETING**

The 12th BRICS Environment Ministers' Meeting was held at Bharat Mandapam in New Delhi. The meeting served as a platform for Ministers, Senior Officers, policymakers, and experts from the Member Countries to engage in substantive discussions, foster consensus and strengthen environmental cooperation. Union Minister for Environment, Forest and Climate Change, Bhupender Yadav presided the meeting. The theme of India's BRICS Chairship 2026 is Building for Resilience, Innovation, Cooperation and Sustainability. Addressing the meeting, Mr Yadav reaffirmed the importance of aligning policy, technology and public participation towards building a sustainable planet following a humanity first approach. He said, India has reduced the pollution emission intensity by more than 37 percent between 2005 and 2022. The Minister highlighted that more than half of India's total power capacity now comes from clean sources. Mr Yadav said that, as Chair, India remains committed to fostering an open, constructive, and consensus-based dialogue and it greatly values the perspectives and contributions of all member countries.

**(Byte - Bhupender Yadav)**